క్లుప్తంగా

కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

ఏఓ ప్రేమ్‌సాగర్

తెనాలిటౌన్: ఖరీఫ్ సీజన్‌లో సాగు చేప ట్టబోయే వరి విత్తనాలను కల్తీ లేకుండా విక్ర యించాలని, కల్తీ విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయా ధికారి జి.ప్రేమ్‌సాగర్ పేర్కొన్నారు. మార్కెట్ యార్డు ఆవరణలోని వ్యవసాయశాఖ కార్యాల యంలో శనివారం విత్తనాలు విక్రయించే డీలర్లతో సమావేశం నిర్వహించారు. సమావే శంలో ఏఓ ప్రేమ్‌సాగర్ మాట్లాడుతూ డీలర్లం దరూ తమ షాపుల వద్ద స్టాక్ బోర్డును ఏర్పాటు చేయాలని, లేబుల ఉన్న విత్తనాలను మాత్రమే అమ్మాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు బిల్లులు ఇవ్వాలని సూచించారు. రైతులకు నష్టం జరిగే విధంగా విత్తనాలు అమ్మినట్లయితే చట్టపరంగా డీలర్ లపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావే శంలో డీలర్లు పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

తెనాలిటౌన్: వీరబ్రహ్మేంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్తెంశెట్టిపాలెంలోని ఆదివారం ఉదయం 10గంటలకు ప్రభుత్వ పాఠశాలలో గత ఏడాది అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు పంపిణీ చేస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ ఈఎల్‌వీ అప్పారావు శనివారం తెలిపారు. పదో తరగతిలో అత్యధిక మార్కులతో ప్రథమ స్థానం సాధించిన విద్యా ర్థికి రూ.మూడువేలు, ద్వితీయ స్థానం విద్యా ర్థికి రూ.రెండు వేలు, తృతీయ స్థానం సాధిం చిన విద్యార్థికి రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న 120మంది పేద విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేష నరీ, డ్రస్సులు ఇస్తున్నట్లు అప్పారావు తెలిపారు.

మందుబాబులపై కేసులు నమోదు

తెనాలిరూరల్: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిపై రూరల్ పోలీసులు కేసులు నమోదు చేశారు. తెనాలి మండలం పెదరా వూరు గ్రామ శివారులో బహిరంగంగా మద్యం తాగుతున్న ఐదుగురిని రూరల్ ఎస్ఐ సీహెచ్. వెంకటేశ్వర్లు శనివారం గుర్తించారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

బైక్ అపహరణ

తెనాలిరూరల్: బైక్ అపహరణపై కేసు నమో దైంది. పోలీసుల కథనం మేరకు పట్టణానికి చెందిన ఓ వ్యక్తి తన పల్సర్ బైక్‌ను తెనాలి మార్కెట్ ఏరియాలోని పురవేదిక వద్ద శుక్ర వారం మధ్యాహ్నం ఉంచి దుకాణాలకు వెళ్లి వచ్చాడు. బైక్ కనబడకపోవడంతో గాలిం చాడు. ఫలితం లేకపోవడంతో వన్‌టౌన్ పోలీ సులను ఆశ్రయించగా శనివారం కేసు నమోదు చేశారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

తెనాలిరూరల్: ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెం దాడు. పోలీసుల కథనం మేరకు నాగాయలం కకు చెందిన కంచె శీనుబాబు(21) ఐతాగన ర్‌లో తన పెదనాన్న వద్ద ఉంటున్నాడు. ఈ నెల 22న పురుగుల మందుతాగి ఆత్మహత్యా యత్నం చేశాడు. బంధువులు గుంటూరు వైద్య శాలకు తరలించగా చికిత్స పొందుతూ శుక్ర వారం మధ్యాహ్నం మృతి చెందాడు. వైద్య శాల నుంచి వచ్చిన సమాచారం మేరకు రూరల్ పోలీసులు శనివారం పోస్ట్‌మార్టమ్ నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూదరుల అరెస్ట్

తెనాలిరూరల్: తెనాలి మండలం నందివెలుగు గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచా రంతో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్ స్పెక్టర్ ఏవీ. చలం, సిబ్బంది శనివారం ఆక స్మిక దాడులు నిర్వహించారు. పేకాట ఆడు తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 7750 స్వాధీనం చేసుకు న్నారు. నిందితులను రూరల్ పోలీసులకు అప్పగించినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

గంజాయి కలిగి ఉన్న యువకుల అరెస్ట్

తెనాలిరూరల్: గంజాయి కలిగి ఉన్న యువకు లను పోలీసులు అరెస్ట్ చేశారు. తెనాలి వన్ టౌన్ సీఐ కె. చంద్రశేఖర్, ఎస్ఐ ఎం. ఉమామ హేశ్వరరావు తమ సిబ్బందితో కలిసి శనివారం రామలింగేశ్వరపేటలోని పాత ఆర్టీసీ డిపో ఆవ రణలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. పట్ట ణానికి చెందిన నలుగురు యువకులు అను మానాస్పదంగా కనబడడంతో వారిని ప్రశ్నిం చి తనిఖీ చేయగా 1250 గ్రాముల గంజాయి లభించింది. గంజాయి స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు.

నిత్యావసర సరుకుల అందజేత

మంగళగిరి: నగరంలోని న్యూ బ్యాంక్ కాలనీకి చెందిన వెంకటేష్‌కు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే) మూడు నెలలకు సరిపడా నిత్యావ సర సరుకులను అందజేశారు. సరుకులను వైఎ స్సార్ సీపీ నాయకులు శనివారం అందజే శారు. తమ ఆర్థిక పరిస్థితి తెలుసుకుని నిత్యా వసర సరుకులు అందజేసినందుకు వెంకటేష్ భార్య లక్ష్మి ఎమ్మెల్యే ఆర్కేకు, పార్టీ నాయ కులకు కృతజ్ఞతలు తెలిపింది.

ప్రాథమికంగానే అధునాతన వైద్యసేవలు

- కొలకలూరు పీహెచ్‌సీలో నాణ్యమైన వైద్యసేవలు
- 17 రకాల రక్త పరీక్షలు, 43 మంది సిబ్బంది
- పెరిగిన ఓపీలు, హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



కొలకలూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

తెనాలిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ఇస్తున్న అత్యధిక ప్రాధాన్యతతో ప్రజలు జీవన ప్రమాణాలు ఎంతోగాను మెరుగుపడుతున్నాయి. గత ప్రభుత్వ హయంలో ఆదరణకు నోచుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఇప్పుడు కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా రూపుదిద్దుకుంటున్నాయి. రూరల్ మండలం కొలకలూరులోని ప్రాథమిక ఆరో గ్యకేంద్రంలోని రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందుతున్నాయి. కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా పీహెచ్‌సీలో సేవలు అందిస్తున్నారు. మండలంలోని కొలకలూరుతో పాటు హాఫ్‌పేట, ఎరుకలపూడి, నం దివెలుగు, గుడివాడ, కోపల్లె, సోమసుందరపాలెం, కంచర్లపాలెం, కఠెవరం గ్రామాలు ఈ ఆరోగ్య కేంద్ర పరిధిలోని వస్తాయి, తాజాగా పీహెచ్‌సీల విలీన ప్రక్రియల్లో భాగంగా కొల్లిపర మండలంలోని అత్తోట గ్రామం కొలకలూరు పీహెచ్‌సీలో కలిసింది. ఆ గ్రామంలోని ప్రజలకు కూడా వైద్య సేవలు అం దించనున్నారు.

పీహెచ్‌సీలో 43 మంది సిబ్బంది..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు, 11 మంది ఏఎన్ఎంలు, 30 మంది ఆశ కార్యకర్తలు పని చేస్తున్నారు. పీహెచ్‌సీకి వచ్చిన రోగులకు మెరుగైన సేవలు అందించడానికి రోగులతో స్నేహ పూర్వకం గా వ్యవహరిస్తున్నారు.

జిల్లాల్లో కంటి వెలుగు మొదటిగ ప్రారంభం...

ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు పథకం జిల్లాలో మొదటిగ పీహెచ్‌లో ప్రారంభించారు. 60 సంవత్స రాలు పైబడిన అవ్వతాతలకు కంటి పరీక్షలు నిర్వ హిస్తున్నారు. పీహెచ్‌సీ పరిధిలోని అన్ని గ్రామాల్లోని అవ్వతాతలకు కంటి పరీక్షలు సచివాలయాల్లో నిర్వ హిస్తున్నారు. కంటి పరీక్షలు చేసి శుక్లం ఉన్నవారికి ఆపరేషన్ నిమిత్తం జిల్లా వైద్యశాలలకు, శంకర్ కంటి ఆసుపత్రికి పంపిస్తున్నారు. అవసరమైన వారికి కళ్ళ జోళ్లు అందిస్తున్నారు.

పీహెచ్‌సీలో పెరిగిన ఓపీ.

ప్రభుత్వం 63 రకాల పరీక్షలు నిర్వహించేందుకు సదుపాయాలను వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కల్పిస్తున్నారు. కొలకలూరు పీహెచ్‌సీలో 17 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యశాల మెడి కల్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్‌వి.సుబ్బారావు తెలిపారు. వివిధ రకాల వ్యాధులకు 172 రకాల మందులు అం దుబాటులో ఉన్నాయి. పాము కాటు, తేలు, కుక్కకా టుకు గురైన రోగులకు మందులతో పాటు ఇంజెక్షన్ లు అందిస్తున్నారు. గతంలో రోజుకు 50 నుంచి 60 మాత్రమే రోగులు పీహెచ్‌సీకి వచ్చేవారు. ప్రస్తుతం రోజుకు 80నుంచి 100 మంది వరకు వస్తున్నారు.

రక్తహీనత రోగులకు ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్లు...

రక్తహీనత బారినపడిన రోగులకు ఐరన్ సుక్రోక్ ఇం జక్షన్‌లు సెలైన్‌లో కలిపి ఇస్తున్నారు. రోజుకు సుమారు ఐదు మంది రోగులకు ఐరన్ సుక్రోజ్ ఇం జక్షన్ ఇస్తున్నారు. గుండెకు సంబంధించి ఈసీజీ పరీ క్షలను 104 వాహనం వద్ద నిర్వహిస్తున్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి ఐదు సంవత్సరాల వయస్సు వరకు వారంలో రెండు రోజుల వంతున నెలకు ఎనిమిది సార్లు వ్యాక్సిన్ ఇస్తున్నారు. ప్రతి గ్రామం లో బీపీ, గుండె జబ్బు, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఎన్‌సీడీసీడీ సర్వేను చేస్తున్నారు.

ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తోంది



ప్రభుత్వం వైద్యశాల అభివృద్ధికి అన్ని సదుపాయాలు కల్పిస్తోంది. గతంతో పోల్చుకుంటే గ్రామస్థాయిలో ఆరోగ్య పరంగా ఏ సమస్యలు ఉన్న రోగులకు వైద్యులు అందుబాటులో ఉంటున్నారు. కుటుంబ డాక్టర్ విధానం ద్వారా మంచంలో ఉన్న రోగుల ఇంటి వద్దకు వెళ్లి వైద్యసేవలు అందిస్తున్నాం. ఇది ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ప్రక్రియ. ఎందరో రోగులకు వైద్యసహాయం అందడంతో రోగాలు నయమవుతున్నాయి.

– డాక్టర్ సీహెచ్‌వి.సుబ్బారావు, మెడికల్ ఆఫీసర్, పీహెచ్‌సీ , కొలకలూరు

శస్త్ర చికిత్సలు చేయడానికి అవకాశాలు కల్పించాలి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు పడకలు ఉన్నాయి. కుటుంబ నియంత్రణ లాంటి శస్త్ర చికిత్సలు చేయడానికి మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలి. పీహెచ్‌సీకి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం.. వీలైనంత వరకు ఇక్కడనే వైద్య పరీక్షలు జరిపి మెరుగైన చికిత్స కోసం గుంటూరు, తెనాలి వైద్య శాలలకు రిఫర్ చేస్తున్నాం. గర్భిణులు అన్ని రకాల పరీక్షలు ప్రతి నెల తొమ్మిదో తేదీన జరుపుతున్నాం. మందులు ఇస్తున్నాం. సిబ్బంది పూర్తి స్థాయిలో ఉన్నట్లయితే 24 గంటల వైద్య సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటాం.

+ డాక్టర్ దిలీప్, వైద్యులు, పీహెచ్‌సీ, కొలకలూరు

మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి



కొలకలూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రత్యేక దృష్టి పెట్టారు. మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు ఉన్నారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారు. గతంలో కన్నా ప్రస్తుతం పీహెచ్‌సీకి వెళ్లే రోగుల సంఖ్య పెరిగింది. ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇస్తున్నారు.

– పినపాటి అనిల్, జెడ్పీస్కూల్ కమిటీ చైర్మన్, కొలకలూరు

వైద్యసేవలు బాగున్నాయి.



మా ఊరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసేవలు బాగున్నాయి. వైద్యులు ప్రతి రోజు అందుబాటులో ఉంటున్నారు. ఏఎన్ఎంలు, సిబ్బంది పీహెచ్‌సీకి వచ్చే రోగుల పట్ల మంచిగా ప్రవర్తిస్తున్నారు. రోగులకు వైద్యులు వైద్య సలహాలు ఇస్తున్నారు. వైద్యశాల అభివృద్ధికి ఇంకా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంది.

–కోడూరు చింతాల్‌బాబు, కొలకలూరు.

సబ్‌జైలు పరిశీలన



తెనాలి రూరల్: తెనాలి సబ్‌జైలును రెండో అద నపు మున్సిఫ్ మేజిస్ట్రేటట్ జె. శ్రీసీత శనివారం సాయంత్రం పరిశీలించారు. జైలు ఆవరణను పరిశీలించి ఖైదీల వసతుల గురించి ఆరాతీశారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారం, తాగునీటిని పరి శీలించారు. అనంతరం మండల న్యాయసేవాధి కార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఖైదీలతో మాట్లాడారు. క్షణికా వేశంలో చేసిన తప్పుల వల్ల జైలుపాలు కావాల్సి వచ్చి ఉంటుందని, ఇకనైనా మారి సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. తాగునీరు, ఫాగింగ్ విషయమై జైలు సిబ్బందికి సూచనలు చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మందలపు వేణు గోపాలరావు, ఉపాధ్యక్షుడు కంచర్ల చంద్రశేఖర్, న్యాయసేవావాధికార సంస్థ సిబ్బంది మహ బూబ్. పీఎల్‌వీ యర్రంశెట్టి అనిల్‌కుమార్ న్యాయమూర్తితో ఉన్నారు.

ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం

తెనాలిటౌన్: నాజరుపేటలోని మన ఇల్లు వృద్ధా శ్రమంలో శ్రీ వేంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో వృద్ధులకు శనివారం అన్నదానం చేశారు. ఎస్వీయోగ కన్వీనర్ ఎం.రమణయ్య, సాంబ్రాజ్యం దంపతుల పెళ్లిరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతి థిగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కఠెవ రపు గ్రామ మాజీ సర్పంచ్ గంపల శివనాగేశ్వ రరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ యోగసభ్యులు ఆశ్రమాల్లో పుట్టిన రోజు, పెళ్లి రోజు వేడుకలను జరుపుకోవడం ఆనందమన్నారు. యోగా సభ్యులు అనూష, జగ దీశ్వరి, ఆశ్రమ నిర్వాహకులు మురళీ, భారతి, పలువురు యోగసాధకులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో భాగస్వాములు కావాలి

డీఈఓ శైలజ


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీఈఓ శైలజ

తెనాలిఅర్బన్: విద్యావ్యవస్థలో సచివాలయ ఉద్యో గులు కూడా భాగస్వాములు కావాలని జిల్లా విద్యాశాఖాధికారిణి పి.శైలజ సూచించారు. సచివా లయ ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు బుర్రిపాలెం రోడ్డులోని మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో శనివారం సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా శాఖలో అమలు చేస్తున్న జగనన్న విద్యాకానుక గోరు ముద్ద వంటి కార్యక్రమాలను పర్యవేక్షించాలని సూచించారు. నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా పర్యవేక్షిం చాలని తెలిపారు. ప్రతి విద్యార్థి యూనీఫాం, బ్యాగ్, షూ, సాక్స్‌లు వేసుకుని పాఠశాలకు వచ్చే విధంగా చూడాల్సిన బాధ్యత మీదేనన్నారు. అలాగే విద్యా ర్థులందరికి టెక్స్ట్‌బుక్స్, నోట్ పుస్తకాలు, డిక్షనరీ అందే విధంగా చూడాలన్నారు. నాడు–నేడు పనుల తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తు ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు ప్రధానోపాధ్యాయులకు సహాయకులుగా ఉండాల న్నారు. పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఇచ్చిన ఆదేశాలను అందరూ అమలు చేయాలని సూచించారు. ఎంఈఓలు మేకల లక్ష్మీనా రాయణ, జయంతిబాబులు మాట్లాడుతూ వారంలో రెండు రోజులు మీకు కేటాయించిన పాఠశాలను తనిఖీ చేయాలని చెప్పారు. అనంతరం మారీసు పేటలోని ఎన్‌సీఆర్ స్కూల్‌ను పరిశీలించి విద్యా ర్థులతో కలిసి మధ్యాహ్నం డీఈఓ భోజనం చేశారు. సమావేశంలో ఇంజినీరింగ్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లు, ఎంఆర్‌సీలు పాల్గొన్నారు.

సమస్యలపై తిరగబడిన స్త్రీలే చరిత్రను సృష్టిస్తారు

స్వయంసిద్ధ కథాసంకలనం చర్చావేదికలో డాక్టర్ చల్లపల్లి స్వరూపరాణి


మాట్లాడుతున్న డాక్టర్ చల్లపల్లి స్వరూపరాణి, వేదికపై అరసవిల్లి కృష్ణ, భండారు విజయ

తెనాలి: ఒంటరి మహిళల జీవనగాథలతో వచ్చిన స్వయంసిద్ధ అణగారి వర్గాల స్త్రీల సమస్యలకు ప్రతిబింబమని ప్రముఖ దళిత బహుజన రచయిత్రి డాక్టర్ చల్లపల్లి స్వరూపరాణి అన్నారు. ఆహ్వానం లక్ష్మి సంస్మరణలో స్థానిక సాహితీ సాంస్కృతిక వేదిక భిన్నస్వరాలు నిర్వహిస్తున్న ప్రతినెలా చర్చాకార్యక్ర మంలో భాగంగా శనివారం సాయంత్రం స్వయం సిద్ధ కథాసంకలనంపై చర్చావేదిక నిర్వహించారు. ఇక్కడి కవిరాజ పార్కులోని వీజీకే భవన్‌లో సభకు సమన్వయకర్తగా సంస్థ కన్వీనర్ కేవీ రాఘవరెడ్డి వ్యవహరించారు. డాక్టర్ స్వరూపరాణి మాట్లాడుతూ, భర్తల నుంచి దూరంగా జీవిస్తున్న మధ్యతరగతి, దళిత, గిరిజన, ఆదివాసీల మహిళల్లో పలువురు కుంగిపోతారని గుర్తుచేశారు. సమస్యలను ఎదుర్కొంటూ తిరగబడిన స్త్రీలే చరిత్రను సృష్టిస్తారని చెబుతూ, అలాంటివారి విజయగాథలే స్వయంసి ద్ధలోని కథలని చెప్పారు. తమ జీవితాల్లోని లోటును భర్తీచేసుకుని, ఇతర పీడితులకు దగ్గరవుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న మహిళల కథ లూ ఇందులో ఉన్నాయన్నారు. ఇలాంటి ఒంటరి స్త్రీల జీవితాలను రికార్డు చేసిన తొలి పుస్తకంగా చెప్పారు. ఒంటరి మహిళ అనగానే సోషల్ ఈవిల్‌గా చూసే సమాజం దృష్టికోణాన్ని ఈ కథలు మారుస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని ఎందరో ప్రముఖ రచయిత్రులు ఒంటరి మహిళలేనని సోదాహరణంగా చెప్పారు. విరసం రాష్ట్ర అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ మాట్లాడుతూ, చలం ప్రస్తావించిన స్త్రీ స్వేచ్ఛ అనే అంశంపై ఇప్పటికీ మాట్లాడటమంటే, నాటి రచయి తలు లేవనెత్తిన సమస్య ఇంకా సజీవంగా ఉన్నట్టుగా చెప్పారు. మార్పు రాకపోగా కొత్త రకం సమస్యలు, సంవేదనలు వస్తున్నట్టు తెలిపారు. ఆధునిక మహిళ చుట్టూ ఉన్న అనేక బంధనాలు, సమస్యలను, తెలుగు సమాజంలో కుటుంబ సంబంధాల్లోని వైరు ధ్యాలను, వైవిధ్యాలను ఈ కథలు బలంగా పట్టుకు న్నాయని చెప్పారు. పుస్తక సంపాదకుల్లో ఒకరైన రచ యిత్రి భండారు విజయ మాట్లాడుతూ ఒంటరి మహి ళలు ఎదుర్కొనే సమస్యలు ఒకేలా అనిపించినా, ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతుల ముసు గులో గిరిజన, ఆదివాసీ, దళిత, మైనారిటీ వర్గాల స్త్రీలకు మరికొన్ని సమస్యలు అదనంగా ఉంటాయని ఈ కథాసంకలనంలోని కథలు వెల్లడిస్తాయని తెలి పారు. కథారచయిత్రులు మందరపు హైమావతి, వైష్ణవిశ్రీ, ప్రజాసాహితి సంపాదకుడు కొత్తపల్లి రవిబాబు మాట్లాడారు. జుగాష్‌విలి, జీఎస్ నాగేశ్వర రావు పర్యవేక్షించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలిత


మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలిత, పక్కనే తహసీల్దార్లు రామ్‌ప్రసాద్, ఎం నాగిరెడ్డి

మంగళగిరి: నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె లలిత అన్నారు. నగరంలోని రాయల్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం ఏఈఆర్ ఓలు, బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లకు కొత్త ఓటర్ల నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులపై శిక్ష ణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1.1.2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. పాత జాబితాలో పేర్లు తొలగించే ముందు కారణాలు పక్కాగా నిర్ధారిం చుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో తప్పుడు పేర్లు లేకుండా పరిశీలన జరపాలన్నారు. అదే సమయంలో అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడాలని సూచించారు. ఎవరైనా ఇతర ప్రాంతానికి వలస వెళ్లినట్లయితే ఆ ప్రదేశంలోని ఏదైనా పోలింగ్ బూత్‌లో పేరు నమోదు చేసుకున్నారా? లేదా? అని నిర్ధారించిన తరువాతే ఇక్కడ జాబితా నుం చి తొలగించాలని తెలిపారు. మృతి చెందిన వారి పేర్లను కూడా పక్కాగా పరిశీలించిన తరువాతే తీసివేయాలన్నారు. కార్యక్రమంలో మంగళగిరి, తాడేపల్లి తహసీల్దార్లు జీవీ రామ్‌ప్రసాద్, ఎం నాగిరెడ్డి, ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ హేమ మాలిని, డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌కే దరియావలి, బీఎల్ ఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సమన్వయంతోనే జగనన్న సురక్ష విజయవంతం

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలి: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ సమ న్వయంతో విజయవంతం చేయాలని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. రాజ కీయ పార్టీలు, కులమతాలతో నిమిత్తం లేకుండా పేదలకు అందిస్తున్న సంక్షేమంలోనూ ఎక్కడైనా అర్హులు మిగిలిపోయినా, తగిన ధృవీకరణత్రాలు అందకున్నా, అలాంటి వారందరినీ గుర్తించి లబ్ధిని కలిగించాలన్న ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గొప్ప కార్యక్రమంలో అందరూ సమష్టిగా భాగస్వామ్యం వహించాలని స్పష్టంచే శారు. జగనన్న సురక్షపై వార్డు కౌన్సిలర్లు, సచివా లయ కన్వీనర్లు, గృహసారథులతో శనివారం సాయంత్రం తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రంలో ఏర్పాటైన సమావేశంలో ఎమ్మెల్యే శివకుమార్ దిశానిర్దేశం చేశారు. వార్డు వలంటీర్లు, సచివా లయ కార్యదర్శులు, గృహసారథులతోపాటు సంబంధిత కౌన్సిలర్లు ప్రతి ఇంటినీ సందర్శిం చాలని సూచించారు. వారి సమస్యలు తెలుసుకో వటం, ఏదైనా సంక్షేమానికి అర్హులై ఉండీ అంద కపోతే వివరాలను నమోదుచేసుకుని తగిన పత్రా లను సేకరించాలని చెప్పారు. కౌలు గుర్తింపు కార్డులతో సహా కుల, వివాహ, జనన, మరణం తో సహా పదిరకాల ధృవీకరణ పత్రాల ఆవశ్యక తను ప్రశ్నించి తెలుసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయ్యాక జరిగే జులై ఒకటో తేదీనుంచి సచివాలయాలవారీగా జరిగే క్యాంపుల్లో అక్కడికక్కడే వారికి ధృవీకరణ పత్రా లను అందజేస్తామని, సంక్షేమ పథకాలనూ మం జూరు చేస్తామని చెప్పారు. పట్టణాల్లో వార్డు కౌన్సిలర్లు, గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌లు, ఎంటీ టీసీలు, జడ్పీటీసీలు కూడా భాగస్వామ్యం తీసు కోవాలని సూచించారు. టీమ్‌వర్క్‌గా జగనన్న సురక్షను పూర్తిచేయాలని చెబుతూ, బాధ్యతగా చేస్తే ప్రజలకు ఎంత మేలు జరుగుతుందో స్వయంగా చూడొచ్చని అన్నారు. సత్వర న్యాయం చేయటం ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి ఆశయమన్నారు. సంక్షేమ పథకాల్లో, గడప గడపకు మన ప్రభుత్వంలో జిల్లాలోనే అగ్రగా మిగా ఉన్న తెనాలిని జగనన్న సురక్షలోనూ అగ్ర గామిగా నిలపాలనీ, ప్రజలకు గరిష్ఠంగా ప్రయో జనం దక్కాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, వైస్‌చైర్మన్లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, ఇరిగేషన్ కార్పొరే షన్ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్, కౌన్సిలరు తాడిబో యిన రామయ్య, తిరుమలశెట్టి శ్రీనివాసరావు మాట్లాడారు.

శ్మశానవాటికల్లో గ్రావెల్ ఫిల్లింగ్



తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి నగ రపాలక సంస్థ పరిధిలోని కొలనుకొండలో ఎమ్మెల్యే ఆర్కే ఆదేశాల మేరకు కార్పొరేషన్ అధికారులు గ్రావెల్ ఫిల్లింగ్ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఎమ్మెల్యే ఆర్కే కొలను కొండ పర్యటించిన సందర్భంలో విశ్వబ్రా హ్మణులు, ముస్లింలు తమ శ్మశానవాటిక ఎత్తు పల్లాలుగా ఉండడంతో దహనం, ఖననం చేసే సమయంలో ఇబ్బందులు తలె త్తుతున్నాయని ఆయన దృష్టికి తీసుకువ చ్చారు. ఎమ్మెల్యే కార్పొరేషన్ అధికారులతో చర్చించి రెండు శ్మశానవాటికల్లో సుమారు రూ.10 లక్షల వ్యయంతో గ్రావెల్ ఫిల్లింగ్ చేపట్టారు. రెండు మూడు రోజుల్లో గ్రావెల్ ఫిల్లింగ్ పూర్తికానున్నట్లు డీఈ కృష్ణారెడ్డి తెలిపారు.

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్


విద్యార్థులకు నగదు బహుమతిని అందజేస్తున్న లయన్స్ గవర్నర్ శ్రీశాంతి దామర్ల.

తాడేపల్లిరూరల్: నగర పాలక సంస్థ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మహా గనర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జి.సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థు లకు 10వ తరగతి విద్య పునాది అని, గొప్ప సంక ల్పంతో చదువును కొనసాగించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. గెలుపు లక్ష్యం కోసం అహర్నిశలు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు జోజప్ప ఆయన మాతృమూర్తి కానుమాను కిరీటమ్మ జయం తి సందర్భంగా అమ్మ అవార్డు పేరిట 2023 పదో తరగతి పరీక్షలలో ప్రథమ స్థానం సాధించిన ఉదయనాగలక్ష్మికి రెండు వేల రూపాయలు, ద్వి తీయ స్థానం సాధించిన జాహ్నవికి వెయ్యి రూపాయలు, మూడో స్థానంలో నిలిచిన వి.కోమ లికి వెయ్యి రూపాయలు బహుమతులను లయన్స్ గవర్నర్ శ్రీశాంతి దామర్ల చేతుల మీదుగా అందజే శారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మిరి యాల సాంబశివరావు, ఉపాధ్యాయులు కె.కాంతా రావు, పి.బుజ్జిబాబు, రామచంద్రారెడ్డి, టి.శ్రీనివాస రావు, ఎస్‌వీఎస్ సత్యనారాయణ, కె. వెం కటేశ్వరరావు, రమణమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి ఉచిత యోగా శిక్షణా శిబిరం

మంగళగిరి: నగరంలోని లక్ష్మీనారాయణస్వామి దేవ స్థాన ఆవరణలో శ్రీ రాధాకృష్ణ యోగా సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ సాయంత్రం ఆరు గం టలకు ఉచిత యోగా శిక్షణా శిబిరం ప్రారంభించను న్నట్లు యోగా సేవా కేంద్రం వ్యవస్థాపకులు, ప్రధాన యోగాచార్యులు పడమట రాధాకృష్ణ యోగి గురూజీ తెలిపారు. మూడు వారాలపాటు జరిగే ఈ యోగా శిక్షణా శిబిరంలో యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎనిమిది సంవత్సరాల నుంచి 80 సంవత్సరాల వృ ద్ధుల వరకు శిక్షణా శిబిరంలో యోగా శిక్షణ పొందవ చ్చునన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని గురూజీ విజ్ఞప్తి చేశారు.

రూ.25లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరంలో కార్పొ రేషన్ స్పెషల్ గ్రాంట్ నుంచి నిధులు కేటాయించి ఎంహెచ్ నగర్‌లో శనివారం సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. డీఈ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంహెచ్‌నగర్‌లో కార్పొషన్ ప్రత్యేక నిధులు రూ.25 లక్షలు వెచ్చించి ఈ రోడ్ నిర్మాణం చేపట్టా మని, మరో వారం రోజుల్లో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం

మంగళగిరి: మంగళగిరి–తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని యర్రబాలెంలోని ముస్లిం ఖబర్‌స్థాన్ (శ్మశానవాటిక) ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ముస్లిం ఖబర్‌స్థాన్ అభివృద్ధికి నగరపాలక సంస్థ సుమారు రూ.28 లక్షల నిధులు కేటాయించింది. ఇటీవల ఖబర్‌స్థాన్ ఆవరణలో మట్టిని తోలించి మెరక పనులు పూర్తి చేశారు. శనివారం ఖబర్‌స్థాన్ చుట్టూ ఉన్న ప్రహరీ పునఃనిర్మాణ పనుల్లో భాగంగా రాడ్ బెండింగ్ పనులు ప్రారంభమయ్యాయి. ప్రహరీ నిర్మాణం పూర్తయిన అనంతరం ఖబర్‌స్థాన్ ఆవరణలో అంతర్గత సీసీ రహదారుల నిర్మా ణంతోపాటు మృతుని అంత్యక్రియలకు హాజరైన బంధువులు వేచి ఉండేందుకు గది నిర్మాణం చేపట్టనున్నారు.